సాక్షి పల్నాడు

ఆదివారం । 23 । జూలై । 2023



ఎనిమిది కేసులు పరిష్కారం

నరసరావుపేటటౌన్: ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఎనిమిది కేసులు పరిష్కారం కాగా రూ.57.53 లక్షలు పరిహారం కింద లభించిందని న్యాయమూర్తి ఓ.వి.నాగేశ్వరరావు తెలిపారు.



వృద్ధులకు న్యాయం అందిస్తాం

మంగళగిరి: వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వృద్ధులకు సమస్యలను ఉచితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ నాగరాజా అన్నారు.



డాక్టర్ గీతాదేవికి బంగారు పతకం

తెనాలిరూరల్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తెనాలి శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన వైద్యుల సమావేశంలో స్త్రీల వైద్యురాలు గీతాదేవికి డాక్టర్ విజయలక్ష్మి బంగారు పతకాన్ని అందజేశారు.

న్యూస్‌రీల్

ఘనంగా ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవం



తాడేపల్లిరూరల్: నగర పాలక సంస్థ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై శనివారం ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళ శాసనాలతో అహోబిల రామానుజస్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మహోత్సవాలను నిర్వహించామని తెలిపారు. ఉదయం 9 గంటలకు అభిషేకం, చాతుర్మాస్య దీక్ష 20వ రోజున సీతారాముల నిత్య కల్యాణం, ఆండాళ్ అమ్మవారికి తులసితో అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం తీర్థప్రసాద గోష్టి కార్యక్రమం ఘనంగా జరిగిందని అన్నారు. అయోధ్య రామజన్మ భూమి న్యాస్ సభ్యులు శ్రీమాన్ రామ్‌విలాస్ వేదాంతి ఆండాళ్ అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. అర్చకులు, వేద విద్యాలయ విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 517 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి కుడి కాలువకు 5,088, ఎస్‌ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 5,988 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.80 అడుగుల వద్ద ఉంది.

డాక్టర్ వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లినిక్‌ల పరిశీలన



గుంటూరుమెడికల్: డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో ప్రభుత్వం అందజేసిన 70 రకాల వైద్య పరికరాలు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పలువురు వైద్య అధికారులు తనిఖీలు చేశారు. అందులో భాగంగా గుంటూరు జిల్లాకు నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ జవ్వాది విజయలక్ష్మి విచ్చేశారు. గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఆవరణంలోని మెడికల్ స్టోర్స్‌లో జిల్లాకు కేటాయించిన వైద్య పరికరాలను సకాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు పంపిణీ చేశారా లేదా అనే విషయాలను రికార్డులు చూసి, ఫిజికల్‌గా పరిశీలించి తెలుసుకున్నారు. అన్ని వైద్య పరికరాలు ఆయా క్లినిక్‌లకు పంపించడంతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌లలో సదరు వైద్య పరికరాలు ఉన్నాయా లేదా అని పరిశీలించేందుకు జొన్నలగడ్డ, రావెల, వరగాని సెంటర్‌లకు వెళ్లారు. అక్కడ వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో మందుల పంపిణీ ఏవిధంగా ఉందనే విషయంపై ఆరా తీశారు. డాక్టర్ విజయలక్ష్మి వెంట ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గిరిధర్, సైమన్ తదితరులు ఉన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమం రద్దు: ఎస్పీ

నరసరావుపేట: జిల్లాలో 24వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన దృష్ట్యా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- చిలకలూరిపేటలో మెగా జాబ్‌మేళా
- 104 మందికి నియామక పత్రాలు అందజేత
- త్వరలో మరికొంత మందికి నియామక పత్రాలు
- నిరుద్యోగుల్లో వెల్లివిరిసిన ఆనందం



నియామక పత్రాలు అందిస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ ఏపీ ఆధ్వర్యంలో చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. మంత్రి రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్య, ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా కల్పిస్తున్నదని వివరించారు. ఎంత ఉన్నత విద్య అయినా సరే ఉచితంగా చదువుకొనేలా అనేక పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో విద్యా విప్లవం కొనసాగిస్తుందని కొనియాడారు. చదువులు ముగిసిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నదని వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకురావడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ సృష్టించి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. దీనికి తోడు స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను బలోపేతం చేసి ఈ సంస్థ ద్వారా కంపెనీలతో ఒప్పందాలు చేయించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగులకు శిక్షణ కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం లభించిన ఉద్యోగ అవకాశాన్ని తొలి మెట్టుగా మాత్రమే భావించాలని, పరిజ్ఞానం పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కృషి చేయాలని చెప్పారు. అవకాశాలు లభించని వారు నిరాశపడకుండా భవిష్యత్తులో ఎంపికయ్యేందుకు ఆశాభావంతో కృషి చేయాలని చెప్పారు.

తరలివచ్చిన కంపెనీలు

జాబ్‌మేళాకు హెటిరో డ్రగ్స్, మాస్టర్ మైండ్స్, గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్, వరాహ క్లైమేట్ ఏజీ ప్రైవేట్ లిమిటెడ్, వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్, అఫెక్స్ సొల్యూషన్ లిమిటెడ్, ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, అపోలో ఫార్మసీ లిమిటెడ్, స్కిల్ క్రాఫ్ట్, తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లిప్ కార్ట్, సీఐఈఎల్, సెలెక్ట్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిటీ మోటార్ వర్క్స్, ఎంఎంసీ హెల్త్ కేర్ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులు వచ్చి అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. మొత్తం 318 మంది అభ్యర్థులు హాజరుకాగా, 104 మందికి నియామక పత్రాలను మంత్రి విడదల రజిని అందించారు. రెండో విడత మరికొంత మందికి నియామక పత్రాలు అందజేస్తామని ఆయా కంపెనీల ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సంజీవరావు, ఎంపీపీ దేవినేని శంకరరావు, చిలకలూరిపేట, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యులు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, వైఎస్సార్ సీపీ నాయకులు గుత్తా యాములయ్య, మద్దూరి కోటిరెడ్డి, తోట బ్రహ్మస్వాములు, సయ్యద్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందంగా ఉంది...



మా లాంటి నిరుద్యోగుల కోసం జాబ్‌మేళా నిర్వహించటం ఆనందంగా ఉంది. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. జాబ్‌మేళాలో హెటిరో డ్రగ్స్ కంపెనీలో ఉద్యోగం లభించింది.

–బి.లక్ష్మీప్రసన్న, విజయవాడ

గొప్ప అవకాశం...



ఉద్యోగ మేళా నిర్వహించటం మా లాంటి వారికి గొప్ప అవకాశం. మాస్టర్ మైండ్స్, స్కిల్ కేర్, హెటిరో డ్రగ్స్ అనే మూడు కంపెనీలకు దరఖాస్తు చేస్తే మూడు కంపెనీలు ఎంపిక చేశాయి. నచ్చిన చోట చేరే అవకాశం లభించింది.

–బి.వెంకటేశ్వర్లు, కంభం, ప్రకాశం జిల్లా

నియామక పత్రం అందించారు...



జాబ్‌మేళా నిరుద్యోగులకు గొప్ప వరం వంటిది. ఇంటర్వ్యూ ముగిసిన వెంటనే నియామక పత్రం కూడా అందించారు. నేను హెటిరో డ్రగ్స్‌లో పనిచేసేందుకు ఎంపికయ్యాను. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

–ఐ నందిని, నరసరావుపేట

పేదింట క్రీడా స్ఫూర్తి నైనా

- రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో కాంస్య పతకం
- అండర్–11 విభాగంలో నంబర్ వన్



టేబుల్ టెన్నిస్ ఆడుతున్న స్ఫూర్తి నైనా (ఫైల్)

కారెంపూడి: పేదింటి గిరిజన బాలిక టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగింది. ప్రస్తుతం అండర్–11 స్టేట్ ర్యాంకింగ్‌లో నంబర్ వన్‌గా నిలిచి ఆగస్టులో బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమౌతోంది. జాతీయస్థాయిలో కూడా సత్తా చాటి ఒలంపిక్స్‌లో ఆడాలని కలలు కంటున్నది ఆమె.

ఇదీ నేపథ్యం..

పల్నాడు జిల్లా కారెంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన చదల ఏసుబాబు కుమార్తె స్ఫూర్తి నైనా. ఏసుబాబు తండ్రి ఆటోడ్రైవర్, తల్లి వ్యవసాయ కూలి. వారిద్దరూ నిరక్షరాస్యులే. ఏసుబాబే వారి వంశంలో తొలి తరం విద్యాభ్యాసకుడు. వ్యాయామ ఉపాధ్యాయునిగా ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు ఇద్దరు పిల్లలు. కుమార్తె, కుమారుడు. స్ఫూర్తినైనా కారెంపూడిలోని ప్రైవేటు స్కూల్లో ఐదో తరగతి చదువుతోంది. చదువులోనూ చురుగ్గా ఉంటూ మరో వైపు టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటుతూ ఏపీ స్టేట్ ర్యాంకింగ్ అండర్–11లో నంబర్ వన్‌గా ఎదిగింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ తండ్రి కూడా బాలికను ఉన్నత స్థానంలో చూడాలని శ్రమిస్తున్నాడు.

తండ్రి శిక్షణతోనే విజయపథంలో..

పేదరికం వల్ల శిక్షణ ఇప్పించలేని పరిస్థితి. దీంతో తండ్రే బాలికకు ఇంట్లో ఏర్పాట్లు చేసి శిక్షణ ఇస్తున్నాడు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. 2022లో విజయవాడ, గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. కానీ పట్టు వీడకుండా జులై 8, 2023లో రాజమహేంద్రవరంలో జరిగిన ఏపీ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలలో అండర్ 11 విభాగంలో నంబర్ వన్‌గా నిలిచి బంగారు పతకం అందుకుంది. బెంగళూరులో ఆగస్టులో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతోంది.

ఏకలవ్య సాధన

ఒకప్పుడు తండ్రి ఏసుబాబు జిల్లా క్రికెట్ టీంలో ప్రతిభ చూపాడు. కానీ అతనికి అవకాశం రాలేదు. దీంతో తన కుమార్తెలో ఏదో ఒక క్రీడలో ప్రతిభను చూడాలని తాపత్రయ పడ్డాడు. టెన్నిస్‌లో పాప ఏకాగ్రతను పసిగట్టి తనకు టెన్నిస్ రాకున్నా సాధన చేసి నేర్చు కుని కుమార్తెకు శిక్షణ ఇస్తున్నాడు. స్వతహాగా ఏకలవ్య ఏకాగ్రత ఉన్న స్ఫూర్తి నైనా తండ్రి చెబుతున్న మెలకువలు వంటబట్టించుకుని క్రీడలో సత్తా చాటుతోంది. ఏనాటికైనా ఒలంపిక్స్‌లో ఆడి సత్తా చాటాలని స్ఫూర్తినైనా కలలు కంటోంది.

అడ్డుగోడలా పేదరికం

కానీ పేదరికం అడ్డుగోడలా నిలుస్తోంది. ఏసుబాబు జీతం కుటుంబ పోషణకు, ఇద్దరు పిల్లలను చదివించడానికే సరిపోతోంది. కుటుంబ ఖర్చులు తగ్గించుకుని కుమార్తెను పోటీలకు తీసుకెళ్తున్నాడు. పాండిచ్చేరి, వడోదర, హైదరాబాద్‌ల్లో జరిగిన జాతీయ పోటీలకు తీసుకెళ్లాడు. వందల మందిని వెనుకకు నెట్టి 29వ స్థానం దాకా చేరుకుంది. 11 ఏళ్లు నిండడానికి మరో ఏడాది సమయం ఉంది.

సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్

బీఎల్‌ఓలకు డ్రస్ కోడ్, కార్డు తప్పనిసరి



వెంకటరెడ్డినగర్‌లో మహిళతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: పట్టణంలోని ఆరో వార్డు వెంకటరెడ్డినగర్ పార్క్ బజార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి వచ్చే నెల 30వరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాపై ప్రభుత్వం తరఫున ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బూత్ లెవల్ అధికారుల ద్వారా చేపట్టారు. నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలో ఓటర్ల జాబితా సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించి బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దిష్ట కాలపరిమితిలో సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని, సర్వే చేసే సమయంలో డ్రెస్‌కోడ్, ఐడెంటిటీ కార్డు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పూర్తి సమాచారం సేకరించిన వివరాలను రిజిస్ట్రేషన్ ద్వారా బుక్‌లో నమోదు చేసుకోవాలని, అదే సమయంలో ఆన్‌లైన్‌లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఓటరు జాబితాలో వివరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. మొత్తం మూడు గృహాల్లో ఓటర్ల జాబితా సర్వేను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, త్వరితగతిన సర్వే కార్యక్రమం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, మున్సిపల్ డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఆర్‌వీ రమణానాయక్‌లకు సూచించారు. ఓటర్ల జాబితాకి సంబంధించి పనులు వేగంగా జరిగేలా చూడాలని, ఆన్‌లైన్ పని సాయంత్రం సమయంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బీఎల్‌వోలను ఆదేశించారు.

ఆరోగ్య కేంద్రాల్లో విజిలెన్స్ తనిఖీలు



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారులు

నగరంపాలెం: గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలోని ప్రైమరీ, అర్బన్ హెల్త్ సెంటర్‌లలో విజిలెన్స్ అధికారులు శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో తనిఖీలు కొనసాగగా, గుంటూరు జిల్లాలోని మేడికొండూరు మండలం మందపాడు గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్, పెదపలకలూరు ప్రైమరీ హెల్త్ సెంటర్, పల్నాడు జిల్లాలోని యడ్లపాడు ప్రైమరీ హెల్త్ సెంటర్, చిలకలూరిపేటలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, బాపట్ల జిల్లాలోని వెదుళ్లపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్, చీరాల మండలం ఈపురుపాలెంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో పర్యటించారు. శస్త్రచికిత్స థియేటర్ల నిర్వహణ, వైద్యుల హాజరు పట్టికలు/విధి నిర్వహణ, మందుల పంపిణీ, మౌలిక వసతులు/సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. తనిఖీల్లో సీఐ ఎ.శ్రీహరిరావు, తహసీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివన్నారాయణ, వ్యవసాయ అధికారిణి వాసంతి, ఎస్‌ఐ ఎం.రామచంద్రయ్య, అటవీ శాఖ రేంజ్ అధికారి షేక్.సైదులు, జీఎస్టీ సీనియర్ సహాయకులు కె.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి రాష్ట్ర స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్

మచిలీపట్నంటౌన్: కృష్ణా జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో మచిలీపట్నంలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకింగ్ క్యారమ్స్ టోర్నమెంట్ (పురుషుల సింగిల్స్) నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల శివనాగమురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని లక్ష్మీటాకీసు సెంటరులో ఉన్న కన్వెన్షన్ హాల్లో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ నెల 25వ తేదీలోగా తమ ఎంట్రీలను సంఘ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయపాల్‌సింగ్‌కు తెలపాలని కోరారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ సెయింట్‌పీటర్స్ MPHW(F) ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కోర్సులు: ANM (నర్సింగ్ కోర్స్) 2సం॥, అర్హత: ఇంటర్ పాస్, వ:17-30సం॥, SC,ST,BCలకు 35 సం॥ ఉచిత విద్య, హాస్టల్ వసతి. 9652998050

■ జీనియస్ కాలేజ్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ కోర్సులు:D.M.P.H.A,D.M.L.T,D.A.N.S, D.R.G.A, అర్హత: ఇంటర్ పాస్, కాలపరిమితి -2 సం॥ (E.M) సంప్ర: ప్యాటిసన్‌పేట, తెనాలి. 9491664920

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counseling, Job Opportunities, Etc. Ph : 93475 62708

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI లకు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

SPOKEN ENGLISH

■ ఇంగ్లీషు 60 రోజులలో 60 గర్ల్స్‌లో ఆఫ్/ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజుల ఫ్రీ క్లాసులకు హాజరు కండి. ప్రామాణిక, గుంటూరు. 9440539029

REAL ESTATE

■ గుంటూరు, ఆటోనగర్ ప్రక్కన జనచైతన్య, అగతవరప్పాడు, కొప్పురావూరు, నంబూరు, కంతేరు, రాజ, మంగళగిరి ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మదలచిన /కొనదలచిన. 9866387899, 8309784909

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్ల తరువు, లాం, చలపతి, సాసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No: 09/2017/G ఓపెన్ ప్లాట్స్ కలవు. సెంటు 2లక్షలు మాత్రమే, స్పాట్ రిజి. సులభ వాయిదా పద్ధతి కలదు. 8827894789

■ చీరాల వాడరేవు రామాపురం బీచ్‌కి దగ్గరలో పొలములు రిసార్ట్స్‌కి హోటల్స్‌కి అపార్ట్‌మెంట్స్‌కి Plots అమ్మదలచినా కొనదలచినా సంప్రదించండి. GM రియల్ ఎస్టేట్స్ ✆ 93906 11839, 89485 86575

■ గుంటూరు to విజయవాడ to కంకిపాడు వరకు లింగమనేని రామన జనచైతన్య అభినందన వెంచర్‌లో మీ ప్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సం)మీ RK : 73824 22777, 94942 87778

రియల్ ఎస్టేట్

Earn 1 Lack to 5 Lacks per month గవర్నమెంట్/ ప్రైవేట్, రిటైర్డ్ లేదా వర్కింగ్ మరియు ఇతర ప్రొఫెషనల్స్ M/F ఫుల్/ పార్ట్ టైం, నెలకు నిజాయితీగా కమీషన్‌పై రూ. 1 లక్ష నుండి 5 లక్షలు వరకు ఇన్‌కమ్ కావలసినవారు సంప్రదించండి. ✆ 9502168948

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కోరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని య6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 99891 57441.

OLD BUILDING

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

FLAT FOR SALE

■ చౌడవరం, లలితపీఠం మరియు SBI బ్యాంక్ దగ్గర, హైవే విల్లా 403, 4వ ఫ్లోర్ 2B/R, 1170Sft ఫుల్ ఫినిష్డ్ గల ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మబడును. 9246481878

■ గుంటూరు JKC కాలేజీ మెయిన్ రోడ్డుకు అనుకొని 2BHF 1250Sft గల ఫ్లాటు రిసేల్‌కి కలదు. కేవలం 45 లక్షలు మాత్రమే✆6305874799

■ కోటప్పకొండ రెడ్ల సత్రమునకు ప్రక్కన ఉన్న DTCP అప్రూవ్ వెంచర్ నందు 300చ॥గ॥ తూర్పుఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. చ॥గ॥ 5,500 మాత్రమే✆8966960009

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డీ-మార్ట్‌కి దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, ఆంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ గౌతమ్‌నగర్ ఏరియాలో 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు కబోర్డ్స్ కలిగి ఉంది. 1కోటి 50లక్షలు, బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. 9399923124

■ గుంటూరు 6/18 బ్రాడీపేటలో శ్రీసాయి అపార్ట్‌మెంట్ నందు 1250 Sft ఉత్తరం ఫేసింగ్ గల 2BHK కేపీలు 4ప్యాన్లు, 7లైట్లు,గీజరు అటాచ్మెంట్స్ అన్నిటితో అమ్మకమునకు కలదు. 9848715153 నో‌బ్రోకర్స్

■ వర్ధమనివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్ : 98481 10543, 70936 09070

HOUSE FOR SALE

■ 1800 చ॥గ॥లు చుట్టూ కాంపౌండ్ వాల్, తోట మరియు ఇల్లుతో వారధి వద్ద విజయవాడ క్లబ్ దగ్గరలో అమ్మకమునకు కలదు. సంప్ర: 8309736099, 9899445678

PLOT FOR SALE

■ ఓబులనాయుడు పాలెంలో కళ్ళంవారి భాగ్య నగర్ సిఆర్‌డిఏ అప్రూవ్ లేఅవుట్ నందు గృహాలకు మధ్యగల ప్లాట్లు అమ్మకమునకు కలవు.✆ 9949827656, 9177859529

■ అమీనాబాద్‌లో కళ్ళంవారి గ్రీన్ సిటీ నందు సిఆర్‌డిఏ అప్రూవ్డ్ లే అవుట్ నందు ఇండిపెండెంట్ గృహాలు మరియు ప్లాట్లు అమ్మకమునకు కలవు✆9949827656, 9177959529

■ అమీనాబాద్‌లో కళ్ళంవారి గ్రీన్ సిటీకి అనుకొని వున్న 9 ఎకరముల లేఅవుట్‌నకు ఉపయోగపడు భూమి అమ్మకమునకు కలదు. ✆9949827658, 9177859529

■ గుంటూరు సుద్దపల్లిడొంకలో ఇక్షప్లాట్స్ అనువుగా ఉన్నాయి.1 ఎకరం ఉత్తరం ఫేసు, 60అ॥రోడ్డు కలిది. బైపాస్‌కి 1 KM &BR స్టేడియంకు2KM దగ్గరలో అమ్మకానికి కలదు✆8919843766, 9396699129

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు సెకండ్ పేజ్‌లో భవానినగర్ పడమర, దక్షిణం కలిగిన రోడ్డుకి అనుకొని ఉన్న స్థలం అమ్మబడును. కొలతలు 55x68 =415గ॥✆6305874799

■ గుంటూరు లాంలో CRDA అప్రూవల్ ప్లాట్లు మరియు పల్నాడు జిల్లా నరసరావుపేట-సత్తెనపల్లి రోడ్‌లో DTCP అప్రూవల్ ప్లాట్లు చాల రీజనబుల్ ధరలో అమ్మకమునకు కలవు. 8185861578

■ Gunturసిటీ,JKCరోడ్, ఆదిటి అపార్ట్ మెంట్స్ /RTO ఆఫీస్‌కి దగ్గరలో ఇన్వెస్టర్స్‌కి, బిల్డర్స్‌కి ఉపయోగపడే 896చ॥గ॥లు స్థలము అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్. సంప్ర: 6309763997

■ తాడికొండ గ్రామములోని MRO ఆఫీస్ దగ్గర 3557.4 చ॥గ॥ల స్థలము SBI ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. రిజర్వు ధర: కోటి 10 లక్షలు. ఫోన్: 63030 31167

■ గుంటూరు రింగ్‌రోడ్డు సెకండ్ పేస్‌లో పడమర ఫేసింగ్ కలిగిన 146 గజాల (23.5x56 = 146) స్థలం అమ్మకమునకు కలదు✆6305874799

■ నరసరావుపేట to చిలకలూరిపేట హైవే ప్రక్కన నరసరావుపేట నుండి 6KM 200Mts దూరంలో ఇసప్పాలెం కేంద్రీయ విద్యాలయ ప్రక్కన 300గ॥ తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు అమ్మబడును. గ॥5000✆9966311328

■ అమరావతిరోడ్డు గోరంట్ల, గుంటూరులో ఇన్వెస్ట్‌మెంట్ కోసం అనుకూలంగా అపార్ట్‌మెంట్/విల్లాస్‌కు దగ్గరలో 1400చ॥గ॥లు తూర్పు ఫేస్, మొత్తంగా/ విడివిడిగా కానీ కలదు. రేట్ 16,000 గోరంట్ల విల్లాస్ ప్రక్కన దక్షిణం ఫేస్ 30అ॥రోడ్డు 177చ॥గ॥ ప్లాట్ కలవు. రేటు 18,000 క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. 9502168948

ప్లాట్ ఫర్ సేల్

స్పాట్ రిజిస్ట్రేషన్ అమరావతి రోడ్‌కు, ఇన్నర్ రింగ్ రోడ్‌కు దగ్గరలో, 1500 చ॥గ॥ల తూర్పు ఫేసింగ్, 40 అ॥ల రోడ్‌లో ప్లాట్ కావలసినవారు సంప్రదించండి. ✆9502168948

TOLET COMMERCIAL

■ గుంటూరు నగరంలో డొంక రోడ్ నందు మూడు వంతెనల సమీపంలో 3800 చ. అడుగుల విస్తీర్ణం కలిగిన హాస్పిటల్ బిల్డింగ్ అద్దెకు కలదు. సం॥ 9948864899

■ గుంటూరు అరండల్‌పేట 9వలైను 2వ అడ్డ రోడ్డు D.No:6-9-28, గ్రౌండ్‌ఫ్లోర్, 2వఫ్లోర్, 3వఫ్లోర్ 1200 Sft సౌత్ ఫేసింగ్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును✆9700118383

■ గుంటూరు అరండల్‌పేట 9/2 విశ్వతేజ అపార్ట్‌మెంట్ నందు 1వ ఫ్లోర్‌లో G-4, 2B/R ఫ్లాట్ ఉత్తర ఫేసింగ్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848477660

■ గుంటూరు దగ్గర తక్కెళ్ళపాడులో రామాలయం ప్రక్కన గల RCC బిల్డింగ్ బ్యాంకులకు, ప్రభుత్వ ఆఫీసులకు అనుకూలమైన బిల్డింగ్ అద్దెకు కలదు. సం: 9398281363, 9618955448

GODOWN FOR RENT

డాక్ లెవెల్ గోడౌను 11000 SFT మరియు G+1 ఆఫీసు 2250 SFT ఏటుకూరు బైపాస్, అనంతవరప్పాడు రోడ్డు, బొంతపాడు, గుంటూరు. 94906 39471

TOLET

■ గుంటూరు విద్యానగర్ 3వలైను నందు తూర్పు ఫేసింగ్ గల 400 sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును✆7780740835

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ గుంటూరు టౌన్ - డొంకరోడ్డు వసంతరాయపురంలో సచివాలయం ఉన్న బిల్డింగ్‌లో 2 షాపులు అద్దెకు,2nd Floor స్థలం లీజుకు ఇవ్వబడును. పాత ఫర్నీచర్ అమ్మబడును✆9703653423

■ గుంటూరు బ్రాడీపేట 5/14 గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ, 2వ ప్రతి ఫ్లోర్ 728 Sft తూర్పుఫేసింగ్ షాపులకు, ఆఫీసులకు ఇతర కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును✆8441214533

LEASE / SALE

■ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజీ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనోప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

LEASE / RENT

■ గుంటూరు, కాకాని రోడ్‌లోని అన్నపూర్ణా షాపింగ్ కాంప్లెక్స్ 5వఫ్లోర్‌లో 20,000చ.అ.ల కమర్షియల్ ప్రిమిసెస్ అమ్మబడును. లేదా లీజు / అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. 8888863333

SERVICES

■ శ్రీ మేఘ బేబికేర్ సెంటర్, కొత్తపేట, గుంటూరు. మీ పిల్లల సంరక్షణ కోసం. 9908871724, 9010923256

■ కపిల ఆవు అమ్మబడును. పూర్తి నల్ల రంగు (8నెలల సూడి) మరియు తెల్ల ఆవు అమ్మకంనకు కలదు. పూర్తి వివరాలకు సంప్ర॥ 9985091890

ASTROLOGY

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ❖ ఆన్‌లైన్‌లో నేర్పబడును. తేది.29-07-23 క్లాసులు Ct : J. శ్రీనివాస్, 99666 66659, www.icasindia.org

BUSINESS OFFER

■ S.Foundationకంపెనీకిప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168.

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710

BABY CARE CENTER

■ 30సం॥ నుండి నడపబడుతున్న సంతోష్ బేబికేర్ సెంటర్ నందు 4నెలల నుండి 4సం॥ వరకు మీ పాప/బాబులను జాగ్రత్తగా చూడబడును. 2వలైను, అంకమ్మనగర్, గుంటూరు. 8686208080

FOR SALE

■ సిటిస్కాన్ సెంటర్ అమ్మకం: అద్దంకి పట్టణంలో రన్నింగ్‌లో ఉన్న సిటి స్కాన్ సెంటర్ అమ్మబడును. ఫోన్ : 9440220406

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర :✆ 945 945 3338

MARRIAGE SERVICE

వధువు కావలెను

■ కాపు/వయసు: 62 సం॥లు/ సొంత వ్యాపారం సొంత ఇల్లు/ భార్య పిల్లలు లేరు/ దురలవాట్లు లేదు. అందమైన వరునికి వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్ సంప్ర: 96526 89566

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978872824, 9848131213

WANTED

■ సిరి మహిళా సాధికారిక వెల్ఫేర్ సొసైటీ నందు (APSACS) పనిచేయుటకు ANMORలు కావలెను. తెనాలిలో సంప్రదించండి. 8978854644, 6305741315

■ సిటీ జంబో జిరాక్స్ 9/1 అరండల్‌పేట గుంటూరులో పనిచేయుటకు 10th, ఇంటర్, చదివిన M/F & కంప్యూటర్ ఆపరేటర్, గుంటూరు లోకల్ వారు మాత్రమే. 9441065559

■ తెనాలిలోని వైష్ణవి కాలేజీ హాస్టల్‌లో పని చేయుటకు మగ హాస్టల్ ఇంచార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి. వైష్ణవి కాలేజ్, స్టేషన్ రోడ్, 9290768284

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పని చేయడానికి అభ్యర్థులు కావలెను. అర్హత: Qul: 10th to P.G, P/T-8000/-, F/T-12,500/- 8500509114

■ గుంటూరు సిటిలోని ప్రముఖ కొరియర్ కంపెనీలో డెలివరీ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. అ: 10th, ఇంటర్, ఆకర్షణీయమైన జీతం, కె. శ్రీనివాస్ సంప్ర॥ 8919687082

■ గుంటూరులోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. అర్హత: B.Sc, MLT, DMLT. ఆసక్తి గల వారు సంప్ర॥ 9100819588 మెయిల్ redcrossguntur@yahoo.co.in

■ గుంటూరు అరండల్‌పేటలోని మా ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత:7th to any degree. Time:10 to 5:30PM నోటార్గెట్స్.జీ:7000-11000✆7997246082

■ Wanted trained experienced and graduate Lady Teachers, Tutors for LKG to 7th class. Shiny kids, Vidya nagar, Guntur✆8790445999

■ Wanted Part Time Teachers Time : 4PM-8PM. Qul: M.Sc / B.Ed / D.Ed/ BTech.Cont ✆9703525425

■ గుంటూరులోని ప్రముఖ కనస్ట్రక్షన్ కంపెనీలో లేడి రిసెప్షనిస్ట్ మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్ర॥✆9502168948

■ గుంటూరు లక్ష్మీపురంలోని యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు ఫీమేల్ ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్(Any Degree) ఫీమేల్ గ్రాఫిక్ డిజైనర్ కావలెను. జీతం: 12000-18000✆8885116191, 9640033247

■ K K మార్బుల్ & గ్రానైట్స్, మా వద్ద అన్ని రకముల మార్బుల్ టైల్స్ & గ్రానైట్ వర్క్ చేయబడును. మారుతీ నగర్, గుంటూరు ✆8500815379

■ పేరేచర్లలోని తులసిగ్రూప్ ఫ్యాక్టరీ నందు అడ్మిన్ ఆఫీసర్‌గా పనిచేయుటకు ఇంగ్లీష్ బాషపై అనుభవం కలిగిన పురుష అభ్యర్థులు కావలెను. hr.manager @tulasigroup.com✆9133642223,9666111347

■ గుంటూరు పట్టణంలోని ప్రముఖ ఐస్ & కూల్ డ్రింక్ షాపు నందు పనిచేయుటకు అనుభవంగల యువతీ/యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం✆9866132826, 9441121025

■ MUS PVT LTD కంపెనీలో సోషల్ మీడియాలో ప్రమోట్ చేయడానికి & డేటా ఎంట్రీ ఎంప్లాయి కావలెను. ఆకర్షణీయమైనజీతం✆9493180043

■ Wanted Mother Teachers (Nur, Lkg and Ukg) Sumedha High School, NGGO's Colony, Main Road, GNT. 522004, Ph: 9440884154

■ నరసరావుపేట, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ బ్రాంచ్‌ల నందు మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు కావలెను. అర్హత: ఏదీ డిగ్రీ, జీతం: 15000/- TA+DA ఇంటర్వ్యూ: శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రై॥లి॥ నరసరావుపేట. 9347224124, 9985299916

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383

■ నర్సులు (ANM, GNM) PRO కావలెను. గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు నర్సులు, PRO కావలెను. సం॥ 9398281363, 9618955448

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీగార్డ్సు M/F కావలయును. ఉచిత వసతి సబ్సిడీ భోజన సదుపాయం గలదు. వెంటనే సంప్రదించండి. 9848091341, 9966701327

■ గుంటూరులో 100 బెడ్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16-30సం॥ 10th-MBA అర్హత గల స్టాఫ్ కావలెను. జీతం:15వేలు వరకు✆9440853099

■ తెనాలి ఆటోనగర్ సోనాలిక ట్రాక్టర్స్ నందు పొన్నూరు, P.V.పాలెం, బాపట్ల, కర్లపాలెం, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, రేపల్లె, భట్టిప్రోలు ఏరియాలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (లోకల్ వారికి) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 7729991100, 7729991108

■ గుంటూరు, అరండల్‌పేట నందు త్వరలో ప్రారంభం కానున్న "ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం" నందు కంచిపట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్ చాతుర్యం గల యువతీ యువకులు కావలెను. టైలర్స్, బిల్లింగ్ ఆపరేటర్, స్టోర్ మేనేజర్, అకౌంటెంట్, హెల్పర్స్, సెక్యూరిటీ, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. సం: 98858 44555

■ తన్వి ఫుడ్స్ నందు పనిచేయుటకు ఆకర్షణీయమైన సేల్స్ గర్ల్స్ & బాయ్స్, కంప్యూటర్ డిజైనర్స్ కావలెను. చంద్రమౌళినగర్, 1/3 లక్ష్మీపురం, గుంటూరు. ✆ 8465901139

■ వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. భార్య భర్తలకు ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, భగత్ సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట, గుంటూరు. సం: 9398281363, 9618955448

■ గుంటూరులోని ప్రముఖ కనస్ట్రక్షన్ కంపెనీలో అపార్ట్‌మెంట్ ఫ్లాటు, ఇండిపెండెంట్ హౌసెస్, ఓపెన్ ప్లాట్లు బుక్ చేయుటకు యువతీ/యువకులు కావలెను. జీతం: రూ.25,000/- 98487 40060

■ డేటాఎంట్రీ టెలికాలింగ్ ఫిమేల్ స్టాఫ్ కావలెను. సం॥ ఆదాయం 1,50,000/- నుంచి 4 లక్షలు. ఆఫీస్ వర్క్, మ్యారేజ్ బ్యూరో నందు Q:ఇంటర్ పైన, గుంటూరు టౌన్ JKC Road. ✆8297547666, 9397979740

■ గుంటూరు బ్రాడీపేట 3/1లోని Mandi Arabic Restaurantలో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. మంచిజీతం ఇవ్వబడును✆9858595959,9949977987

■ ఒంగోలులో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ సూపర్‌వైజర్స్ కావలెను. జీ:18000,PF,ESI జగ్గయ్యపేటలో సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సె॥గార్డ్, సూ॥వైజర్స్‌కావలెను.ఫ్యామిలీకి రూమ్‌ఫ్రీ✆9100097782

■ జీతం నెలకు 12,000-15,000 రెడీమేడ్‌లో సేల్స్ అనుభవం గల స్టాఫ్ కావలెను. చిన్నారిలోకం షోరూమ్, లక్ష్మీపురం, గుంటూరు. 6300435839

■ Experienced Teachers for Maths, Biology(VI-X) P.E.T & ఆయాలు కావలెను. Sri Vidhya High School, NGGO's Colony, Guntur. 9110319031

■ అమరావతిరోడ్డులో త్వరలో ప్రారంభం కానున్న ఓపెన్ ప్లాట్స్ కొరకు / ఏజెంట్స్ & రీసెల్లర్స్ కావలెను సంప్ర॥ ✆9502168948

■ తెనాలి మా ఆఫీస్ (Mee Show) లాజిస్టిక్స్ నందు పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 20000-25000✆7386214432, 9110590535

■ గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థ ఆఫీసులో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్, లేడి టెలికాలర్స్ కావలెను. ఏదీ డిగ్రీ, జీతం+ ఇన్సెంటివ్స్. 9581055942, 8555953807

■ రిసెప్షనిస్టులు కావలెను. అహల్య నర్సింగ్ హోమ్ శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 0863-2225105, 9848590244, 7207143415

■ S.M.R మార్కెటింగ్ నందు మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు వెంటనే కావలెను. సంప్ర: ఫోన్: 9440271577

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 88421.

■ స్టార్ హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబికేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- టూ 30,000/- రూ+లో ఉచితం. ఫోన్ : 94904 82881, 94904 62881

■ విజయవాడ గురునానక్‌కాలనీలో ప్రారంభమయ్యే Amyra Silver Store నందు పనిచేయుటకు సీనియర్ సేల్స్‌మెన్ / ఉమెన్ కావలెను. Qly : ఇంటర్ / డిగ్రీ అర్హత 21 to 30 Y. జీతం 15 to 20 వేలు ESI & PF కలదు. సంప్ర॥ ✆ 99855 55073

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9346416039.

■ Required Experienced Collection Field Executives. Guntur, Macharla, Narsaraopet, Mangalagiri, Tenali, Bapatla, Fixed Salary + Incentives ✆ 90525 10770

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888

■ Need Electricians to work in OE Spinning Mills in Guntur, Andhra Pradesh. Ph: 9949481542

■ గోల్డుకు సహకరించిన వారికి మాత్రమే దఫాల వారీగా 10000ల నుండి 1000000 రూ॥ల వరకు. కావలసిన 10 మందికి అప్పు ఏర్పాటు చేసి 20000 రూ॥లు జీతం లేదా కమీషన్ పొందు వివరములకు సంప్ర. 9502907465

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అడవుల విస్తీర్ణం పెంచాలి

- పర్యావరణ పరిరక్షణపై ఆలోచన చేయండి
- డీఎఫ్‌ఓ రామచంద్రరావు



క్విజ్ పోటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న డీఎఫ్‌ఓ రామచంద్రరావు

కారెంపూడి: అడవుల విస్తీర్ణాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అడవుల విస్తీర్ణం తగ్గడం వల్ల తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి పర్యావరణ పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్.రామచంద్రరావు పిలుపుని చ్చా రు. కారెంపూడి సమీపంలోని నల్లమల కాకిరాల రిజర్వ్ ఫారెస్ట్‌లో మంత్రాలమ్మ కనుమ వద్ద ఉన్న గో సదన్ ప్రాంతంలో శనివారం అడవిలో విత్తన బంతులను డీఎఫ్‌ఓ రామచంద్రరావు, ప్రకృతి ప్రేమికుడు కొమెర అంకారావు (జాజి)తో కలసి ఫారెస్ట్ అధికారులు సిబ్బంది వెదజల్లారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదగా ఇటీవల కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా డీఎఫ్‌ఓ పాల్గొన్నారు. ప్రకృతి సేవకు జీవితాన్ని అంకితం చేసిన జాజీని డీఎఫ్‌ఓ సన్మానించారు. అనంతరం స్థానిక సెంయింట్ జాన్స్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్లో అంకారావు (జాజి) నిర్వహించిన ప్రకృతి పాఠశాల కార్యక్రమంలో డీఎఫ్‌ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు అడవులు, చెట్ల ప్రాముఖ్యతను డీఎఫ్‌ఓ వివరించారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా అడవుల పెంపునకు తమ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. తగ్గిన అడవులు విస్తీర్ణాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం ప్రకృతి ప్రేమికుడు అంకారావు మాట్లాడుతూ విత్తన బంతులు తయారు చేసి వాటిని అడవిలోని మైదాన ప్రాంతాలతో పాటు అడవుల్లో విసరడం ద్వారా పడుతున్న వర్షాలకు విత్తన బంతుల ద్వారా కొత్త మొలకలొచ్చి అవి వృక్షాలుగా ఎదుగుతాయన్నారు. అనంతరం వన్యప్రాణులపై విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు నిర్వహించారు. విజేతలకు డీఎఫ్‌ఓ చేతుల మీదగా బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఆంతోనిబాల, డీఆర్‌ఓలు వై సూర్యనారాయణ, ఎం హరికుమార్, సిబ్బంది షేక్ అమీర్‌జాన్‌బాషా, ఆర్.లక్ష్మణకుమార్‌నాయక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళ మృతిపై శాఖాపరమైన విచారణ

- మృతురాలి కుటుంబానికి రూ.4 లక్షలు ఎక్స్‌గ్రేషియా
- డీఎంఅండ్‌హెచ్‌వో శోభారాణి



వైద్యులతో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో శోభారాణి

దాచేపల్లి : శస్త్ర చికిత్స చేయించుకున్న మహిళ మృతి చెందటంపై శాఖపరమైన విచారణ చేస్తామని మహిళ మృతిపై విచారణ చేస్తాం డీఎంఅండ్‌హెచ్‌వో జి.శోభారాణి అన్నారు. దాచేపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. శస్త్ర చికిత్స చేయించుకున్న భూక్యా నందినీభాయి మృతి చెందటంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నందినీభాయితో పాటుగా మరో ఆరుగురికి శస్త్ర చికిత్స చేశామని, శస్త్రచికిత్స చేసిన తరువాత 6 గంటల పాటు వైద్య పర్యవేక్షణలో ఉంచి ఆరోగ్యం నిలకడగా ఉన్న తరువాత ఇంటికి పంపించామని వైద్యులు సుచరిత, అమూల్య వివరించారు. నందినీభాయికి ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేసిన డాక్టర్లతో కూడా డీఎంఅండ్‌హెచ్‌వో శోభారాణి మాట్లాడారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స వైద్యులు బాగానే చేశారని, శస్త్ర చికిత్స చేయటంతో ఎటువంటి లోపం లేదనీ, నందినిభాయి శరీరంలో అకస్మాత్తుగా రక్తం గడ్డకట్టటం వలనే మృతిచెంది ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశామని డీఎంఅండ్‌హెచ్‌వో వివరించారు. శాఖపరమైన విచారణ చేయించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆమె చెప్పారు. ప్రభుత్వం నుంచి రూ.4 లక్షలు మృతిచెందిన నందినిభాయి కుటుంబ సభ్యులకు అందిస్తామన్నారు.

వైద్యశాలల్లో కేంద్ర బృందం పర్యటన

నివేదికలు కేంద్ర వైద్యశాఖకు అందజేస్తామని వెల్లడి



జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ శోభారాణితో సమావేశమైన కేంద్ర డాక్టర్ల బృందం

నరసరావుపేట: మినిస్ట్రీ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్‌కు చెందిన ఇద్దరు డాక్టర్లు కేఆర్ అనితకుమారి, డీఎస్ సబితదాస్‌లతో కూడిన కేంద్ర బృందం పల్నాడు జిల్లాలో నాలుగు రోజులుగా పర్యటిస్తోంది. ఈ బృంద సభ్యులు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. శోభారాణితో కలిసి వివిధ ప్రాంతాల్లోని ఆరోగ్యశాఖ కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో అమలవుతున్న అన్నీ రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు వివిధరకాల పథకాలను బృందం పరిశీలించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట లింగుంటలోని ఏరియా ఆసుపత్రి సందర్శించి మాతా, శిశు సంరక్షణ సర్వీసులు, రక్తపరీక్ష, రక్త పరీక్షల సర్వీసులు, బ్లడ్ బ్యాంక్ నిర్వహణ, ఓపీ విభాగాలను పరిశీలించి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నీ రకాల పథకాలు నిర్వహణ గురించి ఆరా తీసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాలైన అత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అమరావతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సందర్శించి అక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం గిడుగు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ అన్నీ రకాల సేవలకు చెందిన రికార్డులను పరిశీలించారు. కోటప్పకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దొండపాడు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ ప్రజలకు సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. చిలకలూరిపేటలోని అంబేద్కర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి ప్రజలకు అందుతున్న అన్నీ రకాల వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం పరిశీలించి అమలవుతున్న తీరును ప్రశంసించారు. అలాగే జేఎస్‌వై, జేఎస్ఎస్‌కే, పీఎంఎస్‌వీవై, 108, 104 సర్వీసులు అమలు అవుతున్న విధానాన్ని నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మలేరియా ఆఫీస్‌ను సందర్శించి అక్కడా రికార్డులు, ల్యాబ్‌ను పరిశీలించారు. శనివారం జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారిని కలిసి సంబంధిత రిపోర్టును కేంద్ర వైద్యశాఖకు అందజేస్తామని వారు వెల్లడించారు.

నర్సరీలో నకిలీ మిర్చి విత్తనాలు

కేసు నమోదు చేసిన యంత్రాంగం



పట్టుకున్న నకిలీ విత్తనాల ప్యాకెట్లు

ఈపూరు: నకిలీ మిరప విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో ముప్పాళ్ల రహదారిలోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో గోపువారిపాలెంకు చెందిన తొర్లకొండ ముక్కంటి అనే వ్యక్తి వీరబ్రహ్మేంద్ర నర్సరీని సాగు చేస్తున్నాడు. నకిలీ మిరప విత్తనాలు నాటుతున్నట్లు ఫిర్యాదు మేరకు తనిఖీకి వచ్చినట్లు మురళి పేర్కొన్నారు. నర్సరీని పరిశీలించగా ఆర్మూర్ అనే నకిలీ మిరప విత్తనాల ప్యాకెట్లు దొరి కాయని, 20 ఆర్మూర్ నకిలీ మిరప విత్తనాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నర్సరీ యజమాని ముక్కంటిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే గత ఏడాది మిర్చి పంటకు అధిక లాభాలు రావడంతో రైతులు ఈ ఏడాది మిర్చి పంటపై మొగ్గు చూపారని, దీనిని అదునుగా చేసుకున్న కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలతో నారు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాల వారీగా, మండలాల వారీగా ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డామని, నకిలీ విత్తనాలను నాటేవారిని పట్టుకొని చట్టరీత్యా కేసు నమోదు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఏడీఏ రవిబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మంట కలిసింది!

- పురిటిబిడ్డను మరుగుదొడ్డిలో వదిలేసిన మాతృమూర్తి
- శిశువుకు చికిత్స అందిస్తున్న వైద్యులు
- వినుకొండ బస్‌స్టేషన్‌లో ఘటన



శిశువును పరిశీలిస్తున్న వైద్యులు అబ్దుల్ రజాక్, పట్టణ సీఐ సాంబశివరావు, ఎస్ఐ స్వర్ణలత (ఇన్‌సెట్) ఆడ శిశువు

వినుకొండ టౌన్: అప్పుడే పుట్టిన ఆడ శివును మహిళల మూత్రశాలలో వదిలి వెళ్లిన ఘటన స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. డిపోలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న రవీంద్ర నాయక్ మహిళల మూత్రశాల నుంచి శిశువు ఏడుపు వినిపిరచింది. వెళ్లి చూడగా అప్పుడే పుట్టిన ఆడ శిశువును మూత్రశాలలో వదిలి వెళ్లడాన్ని గమనించాడు. వెంటనే సదరు శిశువును చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వచ్చారు. వైద్యులు అబ్దుల్ రజాక్ శిశువును పరిశీలించారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ సాంబశివరావు ఎస్ఐ స్వర్ణలతతో కలిసి వైద్యశాల వద్దకు చేరుకొని, సమాచారాన్ని అడిగి తెలుసుకొని, విచారణ చేపట్టారు.

నిర్ణీత వేగంతోనే వాహనాలు నడపాలి

బాపట్ల టౌన్: నిర్ణీత వేగంతోనే వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ కోరారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహనలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నో యాక్సిడెంట్ డే శనివారం నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని యాక్సిడెంట్ ప్రోన్, బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించడం జరిగిందని చెప్పారు. వాహనాల వేగాన్ని నిరోధించడానికి, ఇసుకతో నింపిన డ్రమ్స్ ఏర్పాటు చేసి వాటికి రేడియం స్టిక్కర్స్ అతికించాలని కోరారు.రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహనదారులకు చలానాలు విధించాలని సిబ్బందిని ఆదేశించారు.